# స్వర్గానికి నిచ్చెనలు

## డాక్టర్ భానుమతీ రామకృష్ణ

ఇంద్రలోకం
దేవేంద్రుడి మనుమడు భూపేంద్రుడు సింహాసనంలో ఆసీనుడై వుంటాడు!.. చుట్టూ వున్న ఆసనాల్లో మంత్రులూ, మహామంత్రులూ, తదితరులూ ఆసీనులై వుంటారు.

భూపేంద్రుడు: మహామంత్రీ! మన పాలనలో ప్రజలందరూ సుఖులేగదా!

మహామంత్రి: చిత్తం భూపేంద్రా!.. అందరూ సుఖులే! ఆ నారాయణుడి అనుగ్రహంతో తమ పాలన సర్వ జనామోదంగా వున్నదనే చెప్పాలి!...

చుట్టూ ఆసీనులై వున్నవారిలో భూపేంద్రుని పాలనను విమర్శించే ఒకడైన విపుల సింహుడు ఆవేశంతో లేచి నిలబడ్డాడు.

విపుల: మహామంత్రీ! ఆ ముఖస్తుతి మాటలే వద్దంటాను. అవే మాకు నచ్చనివి. భూపేంద్రా! మీ పాలనలో చాలా లోపాలున్నాయని అదే పనిగా మేము ఆరాలు తీసి తెలుసుకున్నాము! మీ తాతగారు దేవేంద్రుని పాలనలో వున్న శాంతిభద్రతలు మీ పాలనలో లేవని ప్రజాభిప్రాయం!..

అది విన్న భూపేంద్రుని మంత్రివర్గంలో ఒకరు కోపంతో లేచి-

మంత్రి: క్షమించాలి విపులసింహా! ఇది ప్రజాభిప్రాయమా! లేక మీ అభిప్రాయమా?

విపుల: రెండూనూ!

మంత్రి: అయితే మీరు పనిగట్టుకుని భూపేంద్రుని పాలనలో లోపాలున్నాయని ప్రజల్లో విప్లవం తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారన్న మాట! అయితే ఒక్క విషయం మర్చిపోతున్నారు! ఆనాడు దేవేంద్రుని పాలనలో ధర్మం కనీసం రెండు పాదాల మీదనైనా నడిచింది! .. ఈనాడు అధర్మం మూడున్నర పాదాల మీద కుంటుతూ నడుస్తూన్న ఈ క్లిష్ట సమయంలో ఎవరు పాలించినా మంచి పేరు తెచ్చుకోలేరు!...

విపుల: అది మీ అభిప్రాయం, సరే ఒక్క ప్రశ్న నేనూ మా వర్గం వారూ సూటిగా అడుగుతాం చెప్తారా?

మంత్రి: అడగండి! చెప్తాం!

విపుల: ఈ దేవేంద్ర సింహాసనం వదలకుండా ఇంద్రవంశ పరంపర ఒక్కరే అధిరోహించాలా?

మంత్రి: (బిగ్గరగా నవ్వుతూ) ఓహో! అదా అసలు విషయం! అర్థమైంది! మీరూ మీ వర్గం వారూ పడ్డ అవస్థ, తీసుకురావాలనుకునే విప్లవం యీ సింహాసనం కోసమన్న మాట! .... అయితే యీ సింహాసనం ఒక్కరు గాదు పది మంది కూర్చునేంత పెద్దదిగా చేయించాలే!

విపుల: ఎందుకూ!

మంత్రి: ఎందుకా మీతోబాటు మీ వర్గంలో అందరూ సింహాసనాక్రమణాసక్తులేగా! మీలో ఏ ఒక్కరు కూర్చున్నామిగతావారు బ్రరువ కిందికి లాగే అవకాశం వుంది గనక ఏకంగా మీ వర్గం అంతా ఉమ్మడిగా కూర్చునేంత పెద్ద సింహాసనం చేయించుకుని తర్వాత విప్లవం లేవండి!

ఇంతలో విశ్వామిత్రుడు ఆవేశంగా ప్రవేశించాడు.

విశ్వామిత్రుడు: భూపేంద్రా! భూపేంద్రా!

భూపేంద్రుడు: ఖంగారుపడుతూ ఆసనం దిగివస్తూ దయచేయండి రాజ ఋషీ!

విశ్వా: (దిగాలుగా) నేను కాదయ్యా రాజ ఋషి!.. రాజ ఋషులు భూలోకంలో అవతరించారు!... నేను పొట్ట అడుక్కుతినే సన్యాసి వెధవని!

భూపేంద్రుడు: (ఓదారుస్తూ)
ఎందుకు మిమ్మల్ని మీరు అలా తిట్టుకొంటారు మహర్షీ! ఆందోళనపడక ఆసీనులు కండి!

విశ్వా: ఎలా ఆసీనుణ్ణి కానయ్యా- ఒకవైపు భూలోకంలో నన్ను అపహాస్యంచేసి నా బ్రతుకు బజారు కెక్కిస్తూంటేను!... (కళ్ళ నీళ్లతో ఆవేదన పడిపోతున్న విశ్వామిత్రుణ్ణి ఓదారుస్తూ)

భూ: మహర్షీ! మిమ్మల్ని అపహాస్యం చేస్తే అది మమ్మల్ని కూడా చేసినట్లే...

విశ్వా: చేసినట్లే కాదయ్యా మిమ్మల్ని కూడా కలిపే చేస్తున్నారు నగతాలి! అందుకే పరుగెత్తుకొచ్చాను!

(అదే సమయంలో "నారాయణ" అంటూ నారదుడు ప్రవేశించాడు).

భూపేం: రండి నారదా రండి!

నార: ఏమిటీ విశ్వామిత్రులవారు ఇక్కడికి దయ చేశారు!... అన్నట్లు వీరు పాత విశ్వామిత్రులా, కొత్త విశ్వామిత్రులా...

భూపేంద్రుడు: పాతేమిటి? కొత్తేమిటి? నారదా? వుండేది విశ్వామిత్రుడు ఒక్కడే గదా!

నార: కాదు భూపేంద్రా! ముగ్గురు!...

భూపేం: ఆ! ఎక్కడున్నారు!

నార: భూలోకంలో! సినిమా విశ్వామిత్రులు!

విశ్వా: అవును భూపేంద్రా! నా గతి చివరకు ఇలా అయింది. నలుగురి నోళ్ళల్లో నానుతున్నాను.

నారదుడు: (నవ్వుతూ) అయినా మొదట్నుంచి మీరు చేసేవన్నీ గూడా అపహాస్యాంపాలయ్యేనవ్వే గదా విశ్వామిత్రా! ఇంద్ర పదవి కోసం తపస్సు చేసి మేనకను చూడగానే దిగజారిపోతిరి! అనవసరంగా అహంకారంతో మీరు కష్టపడి సంపాదించుకున్న తపశ్శక్తినంతా ధారపోసి త్రిశంకుడిని భూమ్యాకాశాల మధ్య వేళ్లాడేట్టు చేస్తిరి!

విశ్వా: నా బ్రతుకు నీకూ నవ్వులాటగా తయారయింది! (కళ్ళు తుడుచుకున్నాడు)


భూపే: ముగ్గురు విశ్వామిత్రులంటున్నారు! ఎవరా ముగ్గురు నారదా!

నార: రాజ ఋషి విశ్వామిత్రుడు! భూలోక విశ్వామిత్రుడూ! త్రిశంకు విశ్వామిత్రుడు!
విశ్వా: చూశావా భూపేంద్రా! భూలోకంలో నేనెంత తేలికైపోయానో!
(వెక్కి వెక్కి ఏడుస్తున్న విశ్వామిత్రుణ్ణి ఓదారుస్తూ)
భూపే: అపురా! పురాణాలూ, పురాణ పురుషులూ అవహేళనకు గురి అవుతున్నారా భూలోకంలో!
నార: పొరపాటు భూపేంద్రా! ఈమధ్యనే భూలోకంలో టి.వి. అనే చిన్న తెరమీద రామాయణ, భారతాలకు భూలోకంలో బ్రహ్మరథం పట్టారు. ఈ విశ్వామిత్రుల వెనక రాజకీయాలున్నాయి భూపేంద్రా!...
భూపే: రాజకీయాలా! .... అంటే?
నార: అంటే ఏముంది! ఇక్కడ భూపేంద్రుడికి ఎదురు విపులసింహుడు, అతని వర్గం! అక్కడ రెండవ ఖండాన్ని పాలించే రాజేంద్రుడికి ఎదురు కపిల సింహుడూ, అతని వర్గం!... వాళ్ళు తెచ్చే విప్లవమే ఈ పరిణామాలకు దారి తీసింది!
భూపే: అయితే భూలోకంలో ఆ రాజ ఋషి విశ్వామిత్రుడుగా వేసే కుర్రవాడు ఎవరు?
నార: అతడు కుర్రవాడు కాదు! అతడు కుర్రవాళ్లను తిట్టే ముసలివాడు.
భూపే: అయితే సినిమా ఎందుకు తీస్తున్నాడు, అందులోనూ విశ్వామిత్ర సినిమా?
నార: సింహాసనం కోసం.
భూపే: సింహాసనం కోసం సినిమానా! ఎలా వస్తుంది!
నార: వస్తుందనే ఆశతోనే! ఇక్కడ భూపేంద్రుడిలాగే భూలోకంలో రెండవ ఖండాన్ని పాలించే రాజేంద్రుడున్నాడు. అతన్ని గద్దె దించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాడా సినిమా విశ్వామిత్రుడు! ఇక్కడ మీ విపులసింహుడి లాగే అక్కడొక



కనిపింపొడున్నాడు! అతనూ
సినిమా రాజ ఋషి విశ్వామిత్రుడి
వర్గంలో వాడే!
భూపే: అయితే అదేదో మేమూ వచ్చి చూడవచ్చా!
నార: తప్పకుండా చూడవచ్చు కాని అతడు మిమ్మల్ని తిడుతూంటే మీరు ఆవేశ పడతారేమో!..
భూపే: ఛ..ఛ.. అలాగైతే యీ సింహాసనంలో యింత కాలం కూర్చోగలనా? అంతగా తల మీదికొచ్చినప్పుడు తగిన చర్య తీసుకొంటాం! పదండి.. తమరూ రావాలి విశ్వామిత్ర మహర్షీ!
విశ్వా: నేను రాను! ఆ ఘోరం నేను చూడలేను.
నార: (ముసిముసిగా నవ్వుతూ) అక్కడ మేనక కూడా వుంటుంది మహర్షీ! అన్నట్టు భూపేంద్రా! ఇక్కడ ఊర్వశీ, తిలోత్తమా, రంభా, మేనకా నాట్యాలతో కళకళలాడే మీ దర్బారు చిన్నబోయింది!

వారెవరూ కనిపించరేం! కొంపతీసి వాళ్ళ గూడా సినిమాల్లో చేరారా!
భూపేంద్రుడు: (చిరునవ్వుతో) నాకు తెలియదు! నేను నాట్యాలూ, నాటకాలూ చూడ్డం అలవాటు లేదు. ఆ నలుగురు అప్సరసలూ విశ్రాంతి తీసుకొంటున్నారేమో!
మహామంత్రి: చిత్తం మహాప్రభూ! ఊర్వశి చాలాకాలం క్రితమే భూలోకం వెళ్లిపోయింది! నారదులవారు చెప్పిన ఆ సినిమాల్లో నాట్యం మానేసి నడివయసు పాత్రలేవో వేస్తోందని విన్నా! ఇక తిలోత్తమ ఆడి ఆడి పాపం మోకాళ్ళ పట్టుకుపోయి, అసలే ఆమెది స్థూల శరీరం కావడం వల్ల ఆమె రెండు కాళ్లూ వాచాయి! భూలోకంలో నుండి ఆయుర్వేద ఔషధం సింద తైలం తెప్పించుకుని కాళ్లకు మర్దనం చేయించుకుంటూ కూర్చుంది! బయటికి కదలడం లేదు!
నార: మరి మేనకా రంభలు ఏమైనారు?
మంత్రి: వారూ లేరు! బహుశా మీరు చెప్పిన సినిమా విశ్వామిత్రుల్లో మేనక పాత్ర కోసం వెళ్లారేమో!...
నార: మీ చాదస్తం! మీ ముసలి రంభా మేనకలకు భూలోకంలో సినిమాల్లో వేషాలిస్తారయ్యా! అక్కడ మెరుపుతీగల్లాంటి రంభలూ, ఆ రంభలూ ఎందరో వున్నారు, పదండి చూద్దురుగాని పదండి మహర్షీ సినిమా మేనకను చూసి పూర్వంలా మళ్లీ జారి పడకండి!
విశ్వా: (కోపంగా) నారదా ఆపు నీ ప్రేలాపన! పిల్లికి చెలగాటం అంటే ఇదే!-
నార: మన్నించండి మహర్షీ!— మీరు అనవసరంగా ఆందోళన పడుతున్నారు! రామాయణ కాలం నాటి మిమ్మల్ని అందరూ మర్చిపోయినా యీనాడు భూలోకంలో తీసే మూడు విశ్వామిత్ర సినిమాల మూలంగా మీ పేరు బ్రహ్మాండంగా మారుమోగిపోతోంది! అదీ ఒక అదృష్టమే గదా!..
విశ్వా: చాలు.. చాలు! రామాయణంలో రాముడితోపాటు ఆ రావణాసురుడి పేరు కూడా ప్రసిద్ధి గాంచింది! అలాగే వుంది నా ప్రసిద్ధి.
భూపేం: పదండి మహర్షీ! అవకతవకలుంటే తగిన చర్య తీసుకొందాం!



నార: పరువు నష్టం దావా వేస్తే సరి!
భూపే: మీరుండండి నారదా! అసలు మీరొక వార్తాపత్రిక అవాలి!
నార: చిత్తం! బయల్దేరండి! రాజ ఋషి సినిమా తీసే చోటికి తీసుకువెళ్తాను. వేళయింది. రండి మహర్షీ! నవ్వు లేని పెండ్లా.... మీరు ముఖ్యంగా చూడాలి!
భూపేంద్రుడు, విశ్వామిత్రుడు, నారదుడు భూలోకానికి బయల్దేరారు.

* * *

## భూలోకం

అరణ్యం-సినిమా సెట్టు. అందులో ఆశ్రమం అందంగా అలంకరించబడి వుంటుంది. పైకి ఆశ్రమంలా కనిపించినా లోపలంతా విలువ గల వస్తువులతో రాజమందిరం లాగా వుంటుంది! కొందరు మునుల వేషాల్లో సినిమా డమ్మీ చెట్ల క్రింద కూర్చుని సిగరెట్లు కాల్చుకుంటుంటారు! కొందరు ఆర్ట్ డైరెక్టర్ అసిస్టెంట్లూ, యితర అసిస్టెంట్లూ కాగితం పూలు ఇనప తీగెలకి చుట్టి ఆశ్రమం చుట్టూ అలంకారంగా వేళ్లాడగడుతుంటారు. ప్రొడక్షన్ మేనేజర్ హడావిడిగా అటూ యిటూ తిరుగుతూంటాడు! భూపేంద్రుడూ నారదుడూ, విశ్వామిత్రుడూ వచ్చి డమ్మీ చెట్ల చాటున నిలబడ్డారు!
విశ్వామిత్రుడు: (ముక్కు మూసుకుని) రామ రామ వీళ్ల మునులా!.. నా ఖర్మ!

ధూమపానం చేసే వీళ్ళు నా శిష్యులా!...

(తల బాదుకునే విశ్వామిత్రుణ్ణి చూసి నారదుడు నవ్వుతాడు)

నార: నీ శిష్యులని ఎవరన్నారయ్యా! వీరు సినిమా రాజ ఋషి విశ్వామిత్రుడి శిష్యులు.

విశ్వా: ఏడీ! ఇంకా ఆ రాజ ఋషి విశ్వామిత్రుడు రాలేదా!..

నార: తొందరపడకండి మహర్షీ! అతడు ఋషి రాజఋషి గదా! మొదట రాజుగా పని చూసుకుని గదా ఋషి వేషం ధరించాలి!

విశ్వా: రాజుగా పనిచేస్తూ ఋషి వేషం వేస్తాడా! అది సాధ్యమా!

నార: సాధ్యమనే చేస్తున్నాడు! తినబోతూ రుచులడగడం దేనికి?

(ఇంతలో పెద్ద కార్లో వచ్చి దిగిన భూలోక సుందరిని చూసి "ఈమే మేనక" అన్నాడు నారదుడు.

విశ్వా: (పరవశంగా) ఆహా, ఎంత అందంగా వుంది! మెరుపు తీగలా మెరిసిపోతోంది.

నారదుడు: (నవ్వుతూ) చూశారా! బ్రహ్మకైనా పుట్టు రిమ్మ తెగులు! యీ దౌర్బల్యం వల్లే గదా ఆనాడు యిబ్బందిలో పడ్డావ్ మహర్షీ!

విశ్వా: (కోపంగా) నారదా! మితిమీరి మాట్లాడుతున్నావ్.. నా శక్తి నీకు తెలీదా!

నార: ఇదుగో యిది రెండో లోపం. యీ అహంకారంతోనే విషయం చెడేది!

(బెల్లం చుట్టూ ఈగలు మూగినట్లు మేనక వేషధారి చుట్టూ అక్కడున్న షూటింగ్ స్టాఫ్ అంతా చేరారు. డ్రెస్సు సరిచేసేవారు, డైలాగ్ పేపరు యిచ్చేవారు, కంటిన్యుటీ చెప్పేవారూ, గుంపుగా వుండడంతో "తప్పుకోండి! అయ్యగారు వస్తున్నారు తప్పుకోండి" అంటూ యిద్దరు మల్లయుద్ధ వీరుల్లాంటి వాళ్ళు దారి చేస్తుండగా ముని కన్యల వేషాల్లో పళ్లాల్లో పూలు తీసి వస్తుంటే సినిమా రాజ ఋషి విశ్వామిత్రుల వారు ఠీవిగా నడుస్తూ ప్రవేశించారు.

"రాజ ఋషికీ జై" అంటూ చుట్టూ వున్న గుంపు అరుస్తుంటే అసలు విశ్వామిత్రుడు

విశ్వా: (ఘోరుమంటూ) నారదా! ఏమిటీ అన్యాయం! ఇతడా విశ్వామిత్రుడు అయితే నా కంత పొట్టవుందా! పైగా ఆ పొట్ట మీద ఒక పట్టా బిగించాడే. అయినా అంత పొట్టా, ఏం తింటున్నాడయ్యా ఆ సినిమా విశ్వామిత్రుడు?

నార: (చిరునవ్వుతో) మిరపకాయ బజ్జీలూ, మీగడ పెరుగూ! చాలా స్వల్పాహారి

విశ్వా: "హయ్యో హతవిధీ" నన్ను ఈ విధంగా చూపిస్తున్నారా!..

(కందమూలాలు తిని కటిక నేల మీద విశ్రమించి శుష్కించిన శరీరంతో వున్న అసలు విశ్వామిత్రుడు సినిమా విశ్వామిత్రుడ్ని చూసి వెక్కి వెక్కి ఏడవడం మొదలెట్టాడు.)

నార: దుఃఖించకు విశ్వామిత్రా! అతణ్ణి చూసి నీవు అసూయపడుతున్నావనుకోగలరు! భూపేంద్రా! ఏమిటా చిరునవ్వులో కూడిన మౌనం! వింతగా వుందా!..


భూపే: అవును! అదే చూస్తున్నా!..

సినిమా విశ్వామిత్రుడు గట్టిగా "రిహార్సల్స్" అంటూ అరిచాడు.

ఒకరు: చిత్తం సార్ షాట్ రడీ! మేనక కూడా వచ్చింది.

సినిమా విశ్వామిత్రుడు: "మంచిది ముందా ఫోన్ తెచ్చి పక్కన పెట్టు"

అసిస్టెంట్: (భయపడుతూనే) సార్ షాట్లో కనిపిస్తుందేమో!




సి. విశ్వా: దానిమీద కాగితం పూల తీగెలు చుట్టి మా కమండలం అడ్డం పెట్టు.

అసిస్టెంట్: (అలాగే చేసి) షాట్ రడీ సార్.

సి. వి: ఊ. యిప్పుడు మేమేం చెయ్యాలని చెప్పాను.

అసి: చిత్తం తమరు కండ్లు మూసుకొని తపస్సు చేస్తున్నట్లుండాలి సార్!

సి.వి. : నేను కండ్లు మూసుకొంటే షాట్ ఎట్లా తీసేదయ్యా (చిరాకు పడ్డాడు)

అసి: మరి తమరు కండ్లు మూసుకొనకపోతే మేనక తపస్సెట్లా భంగం చేస్తుంది సార్!

సి.వి: ఎదురు చెప్పకు! మేం దివ్య దృష్టితో చూస్తాం! కండ్లు తెరిచే వుంటాం!

అసి: చిత్తం సార్!

సి.వి.: ఏదీ రిహార్సల్స్ చూద్దాం, మేనకను ఒకసారి రమ్మనండి!

అసి: చిత్తం తమరు డైలాగ్ చెప్పాకనే ఆమె రావాలి!

సి.వి: 'ఏమా డైలాగు, చెప్పు'

అసి: మేనకా! సిగ్గేల! రా! అంటూ తమరు కాస్త లేచి...

సి.వి: ఊ చాలు! నాకు యాక్షన్ చెప్పక్కర్లేదు. ఊ ఒకసారి చూద్దాం!

సి.వి: మేనకా! ఏమా సిగ్గు! ఎందులకు! మేనకకు సిగ్గా అహహహహహ్హాహ్హా"

అసిస్టెంట్: (ఖంగారుగా) సార్ సార్ ఇప్పుడు మీరు విశ్వామిత్రుడు! పాత రావణాసురుడి లాగా న వ్వుతున్నారు.

సి.వి: ఊ! అలవాటుగా వచ్చింది! ఫర్వాలేదు. యీసారి చూద్దాం..

(టెలిఫోన్ మోగింది. రాజ ఋషి తీసి) హాల్లో మీటింగా! చూద్దాం!

అసి: సార్ మీరు ఫోన్ పక్కన పెట్టుకుంటే పని సాగదేమో సార్!

సి.వి: నా పేరేమిటి? రాజ ఋషి ముందు రాజు, తర్వాతనే ఋషి! ఊ డైలాగ్ చెప్పు!

అసి: చిత్తం! మేనకను పిలవమంటారా!

సి.వి: పిలువు! (మేనక వచ్చి సినిమా విశ్వామిత్రుడి ముందు నిలబడింది)

సి.వి: ఊ.. చూడమ్మా!

సినిమా మేనకకు యాక్షన్ చెబుతున్న సినిమా విశ్వామిత్రుణ్ణి చూసి విస్తుపోయిన అసలు విశ్వామిత్రుడు నారదుణ్ణి చూసి-

అ.వి: అమ్మా అంటాడేమిటయ్యా మేనకని!

నారదుడు: (నవ్వుతూ) ఆయన ఆడబడుచులందర్నీ తన తోబుట్టుల్లాగే చూస్తాడు! అది అలవాట్లో పొరపాటు!

సి.వి: ఊ! డైలాగ్ చెప్పమ్మా!

మేనక: నాకు డైలాగ్ లేదు సార్! పాటతో డాన్స్ అయిన తర్వాత మీరే నన్ను దగ్గరికి పిల్చే డైలాగ్ చెప్తారు!

సి.వి: ఓహో! అవునవునవును!.. మరచాను.. ఏదీ మెనాకా! దగ్గరకు రామ్మా!

అసి: (అదిరిపడి) సార్ సార్ మెనాకా కాదు మేనకా పైగా రామ్మా అంటున్నారు దగ్గరకు రా సుందరీ!

డైలాగ్

సి.వి: ఊ, మాకు తెలుసు! (గర్జించాడు)

మళ్ళీ నవ్వేందుకు ప్రయత్నిస్తూ ఆ! సుందరీ మేనకా! దగ్గరకు రా!

మేనక: రాలేను తపోధనా!

సి.వి: నా దగ్గరకు రావడానికి నీకేమి అడ్డము!

మేనక: మీ గడ్డము! తడుముకోకుండా చెప్పి ఫక్కున నవ్వేసిన మేనకతోబాటు సెట్లో అందరూ నవ్వారు! (చెట్ల చాటున నారదుడూ, భూపేంద్రుడు కూడా నవ్వుతుంటే అసలు విశ్వామిత్రుడు బుంగమూతి పెట్టి ముఖం తిప్పుకున్నాడు)

సి.వి: (చిన్నగా నవ్వి) యిదివరకు యీ డైలాగ్ ఎక్కడో విన్నాం! .. (అంటుండగానే టెలిఫోన్ మళ్ళీ మోగింది)

సి.వి: హల్లో! షూటింగ్‌లో వున్నాను. తడవ తడవకీ డిస్టర్బ్ చేయవద్దని చెప్పలా.. ఏమిటీ! పోలీసుని ఎత్తుకుపోయారా! ... సరే తగిన చర్య తీసుకొంటాం. (ఫోన్ కట్ చేసి) ఆ అసిస్టెంట్ షాట్ రెడీయా! (గడ్డం దువ్వుకుంటూ)

అసి: రెడీ సార్! మీరే కాస్త కాన్‌సన్‌ట్రేట్ చేయాలి సార్! మేనక కాల్‌షీట్లు రేపట్నుంచి లేవు సార్, వేరే వూరు మనిషి గదా సార్.. ఒక్కోసారి పిలిపించాలంటే..

సి.వి: ఊ! మాకు తెలుసు, అందుకే ఎన్ని పనులున్నా ఒక పక్కకు నెట్టి షూటింగ్‌కు అటెండ్ అవుతున్నాను! సరే చెప్పు.... మేనకా!...

మేనక: ఇక్కడే వున్నానండీ (కాస్త విసుక్కుంది బయటికి తెలీకుండా)

సి.వి: ఉన్నావు సరే డైలాగు చెప్పమ్మా!
సేవక: ముందు మీ డైలాగు సార్!
సి.వి: అవునవును! ఏంటో ఈ ఫోన్ అప్పుడప్పుడూ డిస్ట్రబ్ చేస్తూంది!
అసి: సార్ పెద్ద సీను! రెండు షాట్లయినా తీయాలి సార్!... ముఖ్యమైన సీను!
సి.వి: అలాగే వీలైతే సీను సీనే లాగేద్దాం! చూడు సేవకా యిలారా!
అసి: సార్ సార్! సోషల్ పిక్చర్ డైలాగ్ లాగా చెప్తున్నారు.
సి.వి: ఓహో! అవునవును మైండ్ యిక్కడ లేదయ్యా! ఈసారి చెప్తా చూడు! (మళ్లీ టెలిఫోన్ మోగింది)

(విసుక్కుంటూ ఫోన్ తీశాడు)

హల్లో... ఏమిటీ నక్సలైట్లా! మంత్రిగార్ని 'కిడ్‌నాప్' చేశారా!.. మంచిది.

చుట్టూ వున్న అనుచరులు అంతా ఖంగారు పడుతూ సినిమా విశ్వామిత్రుడి చుట్టూ చేరారు.

అనుచరులు: ఇప్పుడెలా సార్! పాపం మంత్రిగారు!
సి.వి: షూటింగ్ కాన్సిల్!
అసి: సార్! సార్! సేవక కాల్షీటు సార్!
సి.వి: దానికంటే ముఖ్యమైన విషయం వుందిలే.

"కిడ్‌నాప్ చేసిన మంత్రిగార్ని వెతికించే పనా సార్" ఆత్రుతగా చుట్టూ వున్న అనుచరులు అడిగారు.

సి.వి: కాదు! తక్షణం మనవారిలో ఒకరికి ఆ మంత్రి పదవీ స్వీకారం చేయిస్తాను! నాకు కొంత బెడద తగ్గుతుంది!...
అనుచరులు: మరి 'కిడ్‌నాప్' అయిన మంత్రి సంగతి!
సి.వి: చూద్దాం!...విడిపిద్దాం! తొందరేముంది! ఎప్పుడు ఏం చేయాలో మాకు తెలుసు! ఊ షూటింగ్ కాన్సిల్!

తల మీద విగ్గూ, అతికించిన గడ్డం పీకేస్తున్న సినిమా రాజ ఋషి విశ్వామిత్రుడి దగ్గరికి ప్రొడక్షన్ మేనేజరు వచ్చి వినయంగా చేతులు కట్టుకుని చెవి దగ్గరకొచ్చి-

ప్రొ.మే: సార్! తమర్ని చూట్టానికి ఎవరో వచ్చారు సార్! మునుల వేషాల్లో వున్నారు.
సి.వి: ఓహో! మా విశ్వామిత్ర గురించి విని హిమాలయాల్లోంచే మహర్షులు దిగి వచ్చి వుంటారంటావా!

సరే ప్రవేశపెట్టు.

ముని వేషాల్లో భుజాలకి పెద్ద పెద్ద సంచులు తగిలించుకుని ఆజానుబాహువుల్లాంటి వ్యక్తులు నలుగురు ప్రవేశించారు.

సి.వి: దయచేయండి .. దయచేయండి. ఎక్కడ నుంచి మీ రాక.
మునులు: పక్క వూర్లో నుండే! తమతో కాస్త పని వుండి వచ్చాం!
సి.వి: సెలవివ్వండి! ఏమా సంచులు?
మునులు: అబ్బే ఏం లేదండీ!

(సంచుల్లోంచి చిన్న సైజు 'గన్స్' బయటికి తీశారు)

సి.వి: (అదిరిపడి) ఏమిటది! మీరు నక్సలైట్ మునులా! ఏయ్ నన్నుల్నే బెదిరించ దానికి వచ్చారా!
మునులు: లేదు సార్!

మీరు 'సోఫర్స్ గన్స్' లాంటివి బాగా తీసన్నారు గదా! అందుకని కొత్త రకం 'లోఫర్స్' గన్స్ మీకు చూపించాలని తెచ్చాం! ఇది మీరు ప్రతి సారుడికీ పంచిపెట్టొచ్చు. చాలా చవక- చూపించమంటూ రా!

సి.వి: (ముచ్చెమటలు పట్టి) "ఒద్దు ఒద్దు! ఇవి మేము తర్వాత చూస్తాం! యిప్పుడు మీరు వెళ్లండి. (హడావిడిగా ఆశ్రమంలోకి వెళ్లిపోయాడు)

'లోఫర్స్ గన్స్' ముని వేషధారులు చెట్ల చాటున దాక్కున్న భూపేంద్రుణ్ణీ, నారదుణ్ణీ, అసలు విశ్వామిత్రుణ్ణీ చూసి వాళ్లలో వాళ్లు రహస్యంగా-

ముని వేషధారులు: "ఒరేయ్ వీళ్లెవరో సి.ఐ.డి.లో సి.బి.ఐ. వాళ్లో లాగున్నారు! పేల్చేంద్రా గన్నూ!

తమ వేపుకు తరుముకొస్తున్న నక్సలైట్ మునుల్ని చూసి "కొంప మునిగింది భూపేంద్రా బ్రతికుంటే బలుసాకు! పదండి పదండి విశ్వామిత్రా" అంటూ ముగ్గురూ తక్షణం అంతర్ధానం అయినారు.

భర్త ఆఫీసు నుంచి తిరిగి వచ్చే వేళయింది. భర్త కోసం వేడి వేడి పకోడీలు హాట్‌ప్యాక్‌లో సర్దింది. హార్లిక్స్ కలిపి ఫ్లాస్క్‌లో పోసింది. ప్యాంట్ మార్చుకుంటాడని లుంగీ సిద్ధంగా వుంచింది. వాష్ బేసిన్ దగ్గర తువ్వాలు, సబ్బు సరే సరి. అయినా భర్త రాలేదు.

'ఈ వేళ ఆలస్యమైందేమిటా?' అనుకుంటూ ఇంటి గేటు దగ్గరికి వెళ్ళింది. వీధి మలుపులో భర్త కనిపించాడు- స్కూటర్ మీద. భర్తను చూస్తూనే నవ్వుతూ గేటు తీసిందామె. నలగని తెల్లచీర, నల్లని కురులులో తెల్లని మల్లెల్ని చూసిన అతడు స్కూటర్ పార్కు చేస్తూ అడిగాడు-

'ఏమిటా భోగం వేషం?'

రెండ్రూపాయల టిక్కెట్లా ఆ గేటు దగ్గర నిలబడటమేమిటి? అతణ్ని ఏమనాలి- పెద్ద శాడిస్ట్!!
అతడు మీ యింట్లో లేక పోవచ్చు- మీ జీవితంలో తారస పడక పోవచ్చు మీ ప్రక్కింట్లో, మీ స్నేహితురాలి జీవితంలో తప్పక తారస పడతాడు. అటువంటి మానసిక రోగికి

మెస్మరైజింగ్ డాక్టర్ -రైటర్. డాక్టర్ సమరం

మెంటల్



ట్రీట్‌మెంట్

"X" క్లినిక్!

ప్రతి గృహిణీ విధిగా

చదవాల్సిన సీరియల్

అతి త్వరలో

ప్రారంభం!